ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శని వారం, ఫిబ్రవరి 16, 2008

నాలుగవ సమావేశము, సంపుటము 1 నంబరు 5

సర్వజిత్ నామ సంవత్సర మాఘ శు. 10.

**SATURDAY, THE 16th FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 1, NO.5**

**27 MAGH, 1929 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| మార్షల్ | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక

### శని వారం, ఫిబ్రవరి 16, 2008
### విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

2. 2008 - 09 సంవత్సరమునకు బడ్జెట్ సమర్పణ ః

3. అనుబంధము.

* * * * *

## ఆంధ్ర ప్రదేశ్ విధాన మండలి

## శనివారం, తేది 16 ఫిబ్రవరి, 2008

(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానములో ఉన్నారు).

* * *

### నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

శ్రీ కె.జానా రెడ్డి: అధ్య క్షా, నాకు సంబందించిన ప్రశ్నలు ముందుకు తీసుకొండి. కొంచెం నేను ఒక అత్యవసర పని మీద బయటకు పోవల్సివుంది.

### పిల్లల అపహరణ కేసులు

ప్రశ్న నెం. 43(681)

శ్రీ గిడుగు రుద్రరాజు:

సర్వశ్రీ గిడుగు రుద్రరాజు, డి .రాజేశ్వరరావు, కునికల జనార్ధన రెడ్డి, ఎం.ఎల్.సి.లు.

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలో పిల్లల కిడ్నాప్ కేసుల సంఖ్య పెరిగిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

(ఇ) అట్టి సంఘటనలను నివారించేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడానికి ఏవేని ప్రతిపాదనలు వున్నాయా?

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా,

(అ) మొదటి ప్రశ్నకు సమాధానం అవునండి, రాష్ట్రంలో కిడ్నాప్ కేసులు పెరిగిన విషయం కొంత వాస్తవమే. వివరాలు క్రింది విధంగా వున్నాయి.

| సంవత్సరం | ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నమోదయిన కేసుల సంఖ్య |
|---|---|
| 2005 | 352 |
| 2006 | 379 |
| 2007 | 514 |

(ఆ) రెండవ ప్రశ్నకు సమాధానం, పిల్లల కిడ్నాప్‌కు సంబంధించి ఐపిసి సెక్షన్లు నాన్-బెయిలబుల్, నాన్-కాంపౌండబుల్ గాను, 363-ఎ, 364, 366, 366-ఎ, 366-బి, 367, 368, 369 మొదలగు సెక్షన్లు విచారించదగినవిగాను వున్నాయి.

* కిడ్నాప్ కేసుల అచూకీ కనుగొనడం అత్యధికంగా 80 శాతంగా వుంది.

* బెయిల్ రద్దు కోసం, నిర్ధిష్ట గడువులోపు చార్జిషీటుల దాఖలు చేయడానికి కృషి చేయడమవుతున్నది.

* పిల్లల కిడ్నాపింగ్ కేసులన్నింటిలో దోష నిర్ధారణ శాతాన్ని పెంచడానికి చ ర్యలు తీసుకోవడమయింది.

* కిడ్నాప్‌లలో ప్రమేయం గల నేరస్థులు వున్న ప్రాంతాలను త్వరితగతిన కనుగొనడానికి ఆధునిక టెక్నాలజీని
ఉపయోగించడం జరుగుతున్నది.
* పట్టణ ప్రాంతాలలో అత్యధికంగా వున్న అట్టి కిడ్నాప్ కేసులను నివారించడం కోసం పాఠశాల అధికారులకు, తల్లితండ్రులకు, ట్రాఫిక్ పోలీసులకు మీడియా అవగాహన కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టింది.
* స్కూలు జోన్లలో పాఠశాల పని వేళలలో పోలీసు పెట్రోలింగును తీవ్రతరం చేయడమయింది.
* దేశంలోని వృత్తిపరమయిన కిడ్నాపర్ల జాబితాను ఆంధ్ర ప్రదేశ్ సిఐడి చే మరలా ప్రచురించడమయింది.

(ఇ) లేదండి.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలలో సుమారు 13,700 పై చిలుకు కిడ్నాప్‌లు జరిగాయని మాకు వున్నటువంటి సమాచారం. ఈ రాష్ట్రంలో పలు విద్యాసంస్థల్లో చదువుకుంటున్నటి చిన్నారి పిల్లలకు సంబంధించిన కిడ్నాప్‌లు పిల్లల తల్లిదండ్రులను బాధిస్తున్నది. మీ ద్వారా గౌరవ మంత్రి గారిని ఈ చిన్న పిల్లల కిడ్నాప్‌లకు సంబంధించి ఎన్ని కేసులు నమోదు అయినాయి, ఎంత మందిని trace out చేసినారు, trace out కానటువంటి వారి సంగతి ఏమిటని అడుగుతున్నాను. అదే విధంగా ఈ కిడ్నాప్ వ్యవహారాలను trace out చేయాడానికి, దీనికి ప్రత్యేకమైనటువంటి ఇన్వెస్టిగేటింగ్ బృందాలను కాని ఏమైనా ఏర్పాటు చేశారా. గతంలో డి.ఐ.జి. స్థాయి అధికారితోటి ఒక మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. అటువంటిది ఏమన్న జరిగిందా. జరిగితే వాళ్లు తీసుకున్నటువంటి నిర్ణయాలు ఏమిటి. ఏ విధంగా దీన్ని trace out చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని చెప్పి నేను మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, మిస్సింగ్ కేసులన్నింటిని కూడా కిడ్నాప్ కేసులుగా మీరు తీసుకువస్తున్నారు. అంటే కొంత మంది తప్పిపోయిన తరువాత నెల రోజుల లోపల దొరకకపోతే వాళ్లను కిడ్నాప్ కేసుల క్రిందనే పరిగణనలోనికి తీసుకువస్తున్నారు. ఇలాంటి వ్యక్తులు రాష్ట్రంలో ఎంత మంది వున్నారనేది ఒకటి. రెండవది ప్రాస్టిట్యూషన్ కోసం చాలా మంది ఆడపిల్లలను ఇక్కడ కిడ్నాప్ చేస్తున్నారు. ఆ కేసులు ఎన్నింటిని నమోదు చేశారని నేను అడగదలచాను. తరువాత ప్రొఫిషినల్స్ కక్షల కొద్ది కొంత మందికి సంబంధించి కూడ ఈ విధంగా కిడ్నాప్‌కు గురి అవుతున్నారు. అంటే ల్యాండ్ కేసుల యందు, ఇలాంటి కేసులకు సంబంధించిన వివరాలను మీద్వారా అడుగుతున్నాను. కనుక ఈ మూడు రకాల కేసుల సంఖ్య ఎంత? వాటి వివరాలు ఏమిటి అనే దాని గురించి కూడ గౌరవ మంత్రి గారు తెలియపరచవలసిందిగా మీద్వారా ప్రార్థిస్తున్నాను. చివరకు ఒక ప్రశ్న ఏమిటంటే ఈ కిడ్నాప్ కేసుల పైన సర్వే చేయడాని కోసం ఒక ఇండిపెండెంట్ బాడీతో అంటే అటు కనీసం యం.బి.ఏ. స్టూడెంట్స్‌తోనైనా లేకుంటే ఒక ఇండిపెండెంట్ ఏజెన్సీతో నైనా అంటే ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజీతో నైనా గాని, ఐ.యస్.బి. వారితోనైనా సర్వే చేయించాలనేటటువంటి ప్రతిపాద న ఏమైనా వున్నదా అనే విషయాన్ని కూడా గౌరవ మంత్రిగారు వివరించాలని కోరదలచాను.

శ్రీ కె.జానారెడ్డి : అధ్యక్షా, ఈ ప్రశ్న కేవలం చిన్న పిల్లలకిడ్నాప్‌కు సంబంధించినటువంటి ప్రశ్న. మొత్తం కిడ్నాప్, అప్‌డెక్షన్, మిస్సింగ్ అన్ని కలిపితే సంఖ్య వేరు. కేవలం చిల్డ్రన్ కిడ్నాపింగ్ అండ్

మిస్సింగ్ సంఖ్య వేరు. తరువాత చిల్డ్రన్‌కు పరిమితమై ముందుగా మీకు సమాధానం చెప్పిన తరువాత ఏదైనా సమాచారం కావల్సివుంటే గౌరవ సభ్యులకు తెలియజేయగలనని మనవి చేస్తున్నాను. చిల్డ్రన్‌కు సంబంధించి ఈ 2004వ సంవత్సరం నుండి 2007వ సంవత్సరం వరకు మొత్తం 388 మందిపై కేసులు నమోదు అయినవి. 363 మందికి 2004వ సంవత్సరం నందు కేసు స్టార్టు చేయడం జరిగింది. 94% డిటెక్టు చేయడం జరిగింది. ఆ సంవత్సరం కన్విక్షన్ 34 మందికి జరిగినాయి. వాటి వివరాలను మరియు ఇంకా మీకు కేసులు కోర్టులో ఎందువల్ల పెండింగ్‌లో వున్నవి అనే వివరాలను తెలియజేస్తున్నాను. 2005వ సంవత్సరంలో 352 మంది చిల్డ్రన్ తప్పిపోయినట్టుగా, కిడ్నాప్ అయినట్టుగా తెలిసింది. అందుకు 333 మంది మీద చార్జిషీటు దాఖాలు చేయడం, 95% డిటెక్షన్ అయింది. 2006వ సంవత్సరంనకు సంబంధించి 379 మందిపై కేసులు నమోదు కావడం, 322 మంది మీద చార్జ్‌షీట్ దాఖాలు చేయడం రెండు కేసులు, 85% డిటెక్షన్ అయింది. 2007వ సంవత్సరం నందు 75% డిటెక్షన్ అయిందని సభకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇంకా మిగితా కేసుల యందు ఇన్వెస్టిగేషన్ కొనసాగుతున్నది. అందులో ముఖ్యంగా మీరు ఒకటి గమనించినట్లయితే కేవలం 2005వ సంవత్సరంనందు 13 కేసులు మాత్రమే ఇంకా డిటెక్టు కాలేదు. మొత్తం నమోదు అయి, అన్వేషణ చేసి, వాటిని ట్రేస్ చేసిన తరువాత మిగిలిన వాటి సంఖ్య కేవలం 13 మాత్రమే వున్నాయని తెలియజేస్తున్నాను. 2006వ సంవత్సరం నందు 12 కేసులు మాత్రమే వున్నాయని, 2007వ సంవత్సరం నందు 13 కేసులు మాత్రమే ఇంకా డిటెక్టు కావల్సి వున్నది. ఇది చిల్డ్రన్‌కు సంబంధించినటువంటి విషయం అధ్యక్షా. ఆ తరువాత ఇంకా ఈ విషయంలో ఎక్కడైతే స్పెషల్ టీమ్స్ ఎప్పుడెప్పుడైతే ఈ కేసులు జరిగినాయో, ఆ కేసులు జరిగినప్పుడు ఆ కేసు యొక్క పూర్వపరాలను దృష్టిలో వుంచుకుని కేసు యొక్క సిరియస్‌నెస్‌ను దృష్టిలో వుంచుకుని స్పెషల్ టీమ్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. కానీ, ప్రతి పోలీసు స్టేషన్‌కు కొన్ని గైడ్ లైన్స్‌ను ఏర్పాటు చేసి, ఇటువంటి మిస్సింగ్ కేసు గాని, కిడ్నాప్ కేసు గాని జరిగినప్పుడు తీసుకోవల్సినటువంటి చర్య కొరకు ప్రతి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఒక అవగాహనను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఆ విధంగా ఏ పద్ధతుల్లో రిజిస్టర్ చేయాలి, ఏ పద్ధతుల్లో ఇన్వెస్టిగేషన్ చేయాలి, ఏ పద్ధతుల్లో ఈ కేసును చార్జిషీట్ చేయాలనేటటువంటి ఒవిషయాలను మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగేలా గైడ్ లైన్స్ ఏర్పాటు చేసి రాష్ట్రంలోని అని పోలీసు స్టేషన్స్‌లోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు తెలియపరచడం జరిగింది. ఆ విధంగా వాళ్లు కేసు రాగానే ఆ గైడ్ లైన్స్‌ను దృష్టిలో వుంచుకుని కేసు నమెదు చేసి ఇన్వెస్టిగేషన్ సాగిస్తారు. ఇన్వెస్టిగేషన్ సాగించిన ఫలితంగా వచ్చినటువంటిదే వివరాలే మీకు చెప్పడం జరిగింది. అంటే 90% above డిటెక్టు చేసినామంటే ఇది పోలీస్ యంత్రాంగం తీసుకున్నటువంటి చర్యలు, ఆ తరువాత సఫలం అయినటువంటి విషయాన్ని సభ్యులు గమనించవలసిందిగా కోరుతున్నాను.

మ.10.10

శ్రీ బి. కమలాకర్‌రావు :- గౌరవ మంత్రిగారు మీ ద్వారా కిడ్నాప్ కేసుల సంఖ్య గురించి చెప్పారు . నేను ఒకటే అడుగుతున్నాను వారు ఈ రోజు జరుగుతున్న కిడ్నాప్‌ల గురించి ఇన్‌వెస్టిగేషన్ జరుగుతున్నది అని చెప్పారు. కానీ, చాలా వరకు పోలీసు స్టేషన్‌లలో కిడ్నాప్ అయిన వెంటనే దరఖాస్తు ఇచ్చి ఇన్‌ఫర్‌మేషన్ చెప్పినా, ఏ పోలీసు స్టేషన్‌లో కూడా ఇన్‌వెస్టిగేషన్ సరిగా జరగడం లేదు.

దరఖాస్తుదార్లను ఊరికే తిప్పడం జరుగుతోంది. అదీ కాకుండా పోలీసు స్టేషనులో హౌజ్ ఆఫీసరు ఎప్పుడూ సమయానికి దొరకరు. వాళ్లు ఎప్పుడు రోడ్లపైన చెకింగులని ఎక్కడో ఉంటారు.

అధ్యక్షా, పిల్లల కిడ్నాప్‌ల గురించి అందరికీ తెలుసు. ఈ రోజుల్లో అందరికీ ఒకరూ లేకపోతే ఇద్దరు పిల్లలు మాత్రమే ఉంటున్నారు. ఆ ఇద్దరు పిల్లలను కూడా కిడ్నాప్ చేయడమే కాకుండా వాళ్లను మర్డర్స్ చేయడం కూడా జరుగుతోంది. ఆ మర్డర్ అయిపోయాక తల్లిదండ్రులు ఏ విధంగా ఉంటారో దానికి ఇన్‌వెస్టిగేషన్ అని మనము పోలీసు ఆఫీసర్ల చుట్టూ సంవత్సరాల కొద్దీ పోతే దీనికి చర్య ఏంటి అని మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను .

ఒక పోలీసే కాదు, సొసైటీ కూడా ఇన్‌వాల్వ్ కావాలని, కమ్యూనిటీ పోలీసింగ్ ఆవశ్యకత ఉందని మంత్రిగారికి చాలా మంది ఎం .ఎల్సీలము కలిసి రిప్రజెంట్ చేశాము . కొంత వర్కు కూడా జరిగింది . మంత్రిగారిని నాలుగు సార్లు కలిశాము . దానికి ఆ రూపకంగా ఒక పరిపక్వత వచ్చేసి కమ్యూనిటీని పోలీసు పరంగా ఏ విధంగా ఉపయోగించుకోవాలి. ఇటువంటి జనాభాలు, ఇన్ని రకాల సొసైటీల్లో ఒక పోలీసే అన్నీ చేయలేడు . సొసైటీ కూడా ఇన్‌వాల్వ్ కావాలి . వేరే వేరే దేశాలలో వాళ్లు ఇన్‌వాల్వ్ అయిన దానికి మంచి రిజల్ట్ ఉన్నదని శ్రీనివాసులుగారు చెప్పారు. మాకూ అనుభవం ఉంది . దాని గురించి మంత్రిగారిని అడుగుతున్నాను ఇలాంటి విషయాలలో కమ్యూనిటీ పోలీసింగ్ పర్‌ఫెక్ట్‌గా ఉండవలసిన ఆవశ్యకత ఉన్నది. కాబట్టి దాన్ని గుర్తు చేస్తూ మీద్వారా అడుగుతున్నాను .

శ్రీ బి. చెంగల్‌రాయుడు:-అధ్యక్షా, మంత్రిగారు percentage of detection చెప్పారు. What is the percentage of conviction? Conviction ఎంత పర్సెంటేజీ వచ్చింది అనేది తెలిపితే బాగుంటుంది . 100 శాతం కన్‌విక్షన్ వచ్చేటట్లుగా చర్యలు తీసుకోవాలని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను .

శ్రీ కె. నాగేశ్వర్:- అధ్యక్షా, పిల్లల కిడ్నాప్‌లపైన ముఖ్యంగా టీ.వీ ఛానల్స్ విపరీతంగా కవరేజ్ ఇస్తుంది. అది ఒక రకంగా చూస్తే పిల్లలు దొరకడానికి ఉపయోగపడుతోంది అనిపిస్తుంది. మరొక రకంగా చూస్తే ఇలా కిడ్నాప్ చేస్తే వార్తల్లోకి రావచ్చు, డబ్బులు సంపాదించవచ్చు అనేటటువంటి నేరస్థులకు మోటివేటెడ్‌గా ఉందా అనిపిస్తుంది. ప్రభుత్వం యొక్క అవగాహన ఏంటి? మీడియా విపరీతంగా ఈ కిడ్నాప్ కేసులను కవర్ చేయడం ద్వారా పోలీస్ ఇన్‌వెస్టిగేషన్ పైన ఏమైనా ప్రభావం పడుతోందా?

డా. మసాల పద్మజ :- అధ్యక్షా, హాస్పటల్స్ మరియు స్కూళ్లల్లో కిడ్నాప్‌లే కాదు హత్యలు కూడా జరుగుతున్నాయి . మంత్రిగారు ఇచ్చిన సమాధానాలకు కూడా మీడియా సెన్సిడైజేషన్ ప్రోగ్రామ్స్ చేస్తున్నామని అన్నారు . గౌరవ సభ్యులు నాగేశ్వర్‌గారు అడిగినట్లు ఈ ముఠాలను పట్టుకోవడంలో, కిడ్నాప్ కేసులను సాల్వ్ చేయడంలో మీడియా మరియు ప్రజలు ఎక్కువ చొరవ చూపుతున్నారు . ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు పోలీసులకు ఇన్‌ఫాం చేస్తే వాళ్లు వెంటనే రియాక్ట్ అయితే outskirts దాటకముందే వాళ్లను వెంటనే పట్టుకోవడానికి అవకాశం ఉంటుంది . ఇంత వరకు ఎంత మంది ముఠాలను పట్టుకున్నారు . ఇలాంటి ముఠాలను పట్టుకోకపోతే మళ్లీ మళ్లీ రిపీట్ అయ్యే ఛాన్సెస్ ఉన్నాయి . స్కూల్ దగ్గర పెట్రోలింగ్ కాకుండా ఒక హోం గార్డును కూడా వేస్తే

బాగుంటుందని నా suggestion. ఇప్పటి వరకు ఎన్ని ముఠాలను పట్టుకున్నారు, నివారణ చర్యలు ఏం తీసుకున్నారు అని బమంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ బి.కమలాకర్‌రావు:- ఛైర్మన్‌గారూ మీ ద్వారా మంత్రిగారికి విన్నపం ఏమిటంటే చిన్నపిల్లల గురించి టీ. వీల్లో పబ్లిసిటీ ఎక్కువగా వస్తుందని నాగేశ్వర్‌గారు చెప్పారు. చిన్న పిల్లలు కిడ్నాప్ అయిన తర్వాత మ్యాగ్జిమమ్ ఛానల్స్ వాళ్లు వాళ్ల ఇంటి చుట్టూ తిరుగుతుంటారు . అయితే హోం డిపార్టుమెంటు వారు వాళ్లను పట్టుకోవడమో లేకపోతే వాళ్లను విడిపియ్యడమో చేసిన తర్వాత ఈ యొక్క కార్యక్రమం చేసినట్లుగా, అదే రేంజిలో వస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

రెండవ విషయం ఏమిటంటే రోజు రోజుకు పిల్లల కిడ్నాప్ ఎక్కువగా జరుగుతుంది . దీని మీద గట్టి చర్యలు తీసుకోవాలని చెప్పి కొంత మంది మాట్లాడుతున్నారు . దీని ద్వారా చట్టాన్ని ఏమైనా ఛేంజ్ చేసి ఎక్కువ ఎవరైతే కిడ్నాప్ చేశారో వాళ్ల మీద చర్యలు తీసుకునేందుకు చట్టాన్ని సవరించాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను .

SRI TIRUMALA SRINIVASULU : Mr. Chairman, Sir, the Hon'ble Minister has just now stated that the percentage of detection is about 95%. Hence, I would like to know through you from the Hon'ble Minister as to whether the International, inter-state and cult gangs are being involved in kidnapping the children because it is everybody's concern. I request the Hon'ble Minister to kindly reply.

శ్రీమతి పుల్లా పద్మావతి :- రెండు నెలల క్రితం వరంగల్‌లో కూడా ఒక ఇన్‌సిడెంట్ జరిగింది అది ఏమంటే ఒక చిన్న పాపను కిడ్నాప్ చేసి చంపడం జరిగింది. వెంటనే పోలీసులు వాళ్లను పట్టుకోలేకపోయినా వాళ్లను ఎన్‌కౌంటర్ చేయడం జరిగింది అయితే దాన్ని హర్షించాలో లేదో తెలియదు కానీ అలాంటి శిక్షలకు మనం చంపడం ఒకటే దానికి సరికాదు. కానీ అంత కఠినంగా శిక్షించే స్థాయికి మన చట్టాలు ఎదిగితేనే ఇలాంటివి ముందు ముందు జరగకుండా ఉంటయని. ఎందుకంటే పాప కానీ బాబు కానీ ఏ స్థాయిలో ఉన్న ఎవరైనా చనిపోతే ఒక తండ్రి భుజాల మీద పిల్లల శవాలు తీసుకుపోయే పరిస్థితి ఎవ్వరికీ రాకూడదు . అలాంటి స్థితి వచ్చిందంటే అలాంటి వాటికి శిక్షలు అతి భయంకరంగా, క్రూరంగా ఉంటేనే ముందు ముందు ఇలాంటి నేరాలు జరగకుండా ఉంటాయనే ఇలాంటి ఆలోచన చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ కె. జానారెడ్డి :- అధ్యక్షా, conviction గురించి అడిగారు . Conviction మీద గౌరవ సభ్యులందరికీ నా విజ్ఞప్తి ఏమిటంటే ఎప్పుడైతే 90% above detection చేసి వారి వారి పిల్లలను అప్పజెప్పినామనే విషయానికి ఇది డిపార్టుమెంటును, ప్రభుత్వాన్ని అభినందించవలసిన విషయం అని నేను గుర్తు చేస్తున్నాను . ఆ తర్వాత course ఏదైతే ఉన్నదో short చేసి కోర్టులో వేసిన తర్వాత conviction. ఆ బాధ్యత కూడ పోలీస్ మీద ఉన్నది . పరిశోధన పటిష్టంగా చేయడం, సాక్షులను క్రమంగా హాజరు చేయించడం వారికి తగిన రక్షణ ఇవ్వడం ఇవన్నీ ఒక భాగం . అవి కూడా చాలా శ్రద్ధతో చేస్తున్న విషయాన్ని మీకు గుర్తు చేస్తూ conviction కూడా 2003లో 45 మందికి, 2004లో 34 మందికి, 2005లో 9 మందికి, 2006లో 10 మందికి conviction అయింది . Conviction rate అంటే అధ్యక్షా, తర్వాత కేసులు వస్తూ వుంటే ఆ సంవత్సరానికి conviction అయినటువంటివి

ఆ తర్వాత అక్విటల్ అయినవే ఎక్కువ ఉన్నాయి. Conviction కంటే వాస్తవం ఇందులో కొన్ని కాంప్రమైజ్ అయినటువంటి కేసులు కూడా ఉన్నాయి . చట్టంలో ఉన్నటువంటి ఆ పరిధిని ఉపయోగించుకొని కాంప్రమైజ్ కూడా అయినారు. ఏది ఏమైనా పోలీసు కేస్ చేసి వాళ్లను అప్ప చెప్పడం ఆ తర్వాత కఠినంగా శిక్షించడం కొరకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుంది. మీరందరు కోరినట్లుగా ఆ దోషులను కఠినంగా శిక్షించడానికి ఇంకా చట్టంలో అవసరమైనటువంటి ఏదైనా మార్పులు ఉంటే మీ ఆలోచనలు మాకు అందించండి, లేక మీ ఆలోచన ప్రకారం exoertsతో కూచోబెట్టి ఇంకా కఠినమైన పద్దతులు వినియోగించడానికి చట్టంలో మార్పు చేర్పుల గురించి కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను . ఆ తర్వాత ఎన్ని కేసులు, ఎన్ని ముఠాలు అనే విషయాన్ని మీరు ఇంకొక ప్రశ్న ద్వారా వాటిని మీరు కోరితే పూర్తి సమాచారం ఇస్తాను. కానీ randum గా మీకు ఒకటి రెండు గుర్తు చేస్తున్నాను .

ఉ. 10.20

ఈ మధ్య 2007లో మాస్టర్ శ్రీ కృష్ణంరాజు అనే ఆరు సంవత్సరాల పిల్లవాణ్ణి కిడ్న్యాప్ చేసి 20 లక్షల రూపాయలను డిమాండ్ చేశారు. వారిని పట్టుకొని పిల్లవాడిని వారి తల్లిదండ్రులకు అప్ప గించాము. కేసు కూడా పెట్టడం జరిగింది. సత్యాదేవి అనే 14 సంవత్సరాల అమ్మాయిని కిడ్నాప్ చేసి రూ.50లక్షలు డిమాండ్ చేశారు. ఆ అమ్మాయిని ట్రేస్ చేసి తీసుకురావడం జరిగింది. చాణుక్యనా యుడు అనే మూడు సంవత్సరాల పిల్లవాడు, జె.వి.ఆర్ మోడల్ స్కూల్‌లో చదువుతున్నాడు, అతన్ని గురించి రూ.30లక్షలు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో మూడు నాలుగు మిస్సింగ్ సంఘటనలు జరిగాయి. నలుగురిని వారి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. పోలీసులు చేస్తున్న కృషి చాలా ఉందని తెలియజేస్తున్నాను. ఆ గ్యాంగ్స్ యొక్క బ్యాక్ గ్రౌండ్‌ని బట్టి మేము తీవ్రమైన చర్యలు తీసుకొంటున్నాము. అది ఎటువంటి కిడ్న్యాప్, ఏమిటి అని గుర్తిస్తాము. కొంత మంది సభ్యులు చెప్పి నట్లు, ఇది పోలీసు బాధ్యతేనా, లేక పోలీసులమూలానే ఇదంతా ఉన్నదా అనే అంశాన్ని గుర్తు చేయాలి. పోలీసులకు బాధ్యత పెరిగింది. ఈ బాధ్యతకి అవసరమైన విధంగా ప్రజల నుండి సంస్థల నుండి మా నుండి అటువంటి సహకారాన్ని ఇచ్చి పూర్తిగా ఈ నేరస్థులను కఠినంగా శిక్షించడానికి అందరి సహ కారం కావాలి. ఉన్న పరిస్థితుల్లో 95 శాతం డిటెక్ట్ చేస్తున్న విషయం మనందరికి తెలుసు. ఒక్కోసారి వారి వారి బంధువులే కక్షలతో తీసుకువెళ్లి దాచేయడం జరుగుతోంది. వారి స్నేహితులు ఎత్తులకు డబ్బు డిమాండ్ చేయడమో లేక, ఆ గంటలో ఎవరో ఎత్తుకుపోయిన వారిని 15, 20 రోజుల్లోనో, మూడు రోజుల్లో మాకు అప్పగించలేందంటే ఇది పోలీసుల తప్పు అంటారా? సమాజం గ్రహించాలని కోరుతున్నాను. మీరు ఇచ్చిన సమాచారాన్ని తీసుకొని ప్రభుత్వం రాత్రింబవళ్లు తీసుకొని కృషి చేస్తున్నది. ఈ సమస్యని కేవలం పోలీసులు పట్టుకొని రాలేదంటే ఎట్లా? ఇళ్ల నుండి పిల్లలు బయ టకు పోతున్నప్పుడు, మీకే తెలియదంటూ, పోలీసులకు వెంటనే వారి ఆచూకీ తెలియలేదా అని మీరంటే ఎట్లా. అయినా, సమాజ బాధ్యతగా ప్రభుత్వం స్వీకరించి, వీటి విషయంలో ప్రయత్నాలు చేస్తున్న విషయం, సమాజం గమనిస్తూ సహకరించాలని కోరుతున్నాను. నిర్లక్ష్యం ఉంటే ప్రశ్నించాలి. మీరు ఇచ్చిన సూచనలు తీసుకొని, నూటికి నూరు శాతం పర్యవేక్షిస్తామని తెలియజేస్తున్నాను. మీడియా వారు ఇచ్చే సమాచారం అప్పుడప్పుడు ఉపయోగపడుతుంది. కానీ, చాలాసార్లు మీడియా ఎక్కువగా ఆందోళన కరమైన పరిస్థితి తెస్తున్న విషయాన్ని గమనిస్తున్నాను. సైబరాబాద్ పరిధిలో స్వప్న అనే అమ్మాయి విషయంలో ఒక కమ్యూనిటీ వారే చేశారని, లేక మరో కమ్యూనిటీ వారే చేశారని,

ప్రతి రోజు మీడియా చేసిన ప్రచారం వల్ల, ఒక కమ్యూనల్ పరిస్థితి తెచ్చే పరిణామం సంభవించింది. 15,20 రోజుల తరువాత వారు ఇద్దరు ప్రేమించుకొని వెళ్లిపోయారని వారి తల్లి దండ్రులు చెప్పారు. తల్లిదండ్రులు, ఇంటి ప్రక్కన ఉన్న వారు తొలుత తప్పుడు సమాచారం ఇచ్చారు. వారిని ట్రేస్ చేయ డానికి పది, పదిహేను రోజులు పట్టింది. రకరకాలుగా మీడియా ఇచ్చిన సమాచారం వల్ల ప్రజలను, సమాజాన్ని ఆందోళనకు గురిచేసింది. వాస్తవ విషయాలను, సత్యమైన విషయాలను కొంత అవగాహ నతో కూడిన విషయాలను ఇవ్వాలని ఈ సభ ద్వారా మీరు విజ్ఞప్తి చేయండి. కమ్యునిటీ పోలీసింగ్ కొంత పరిశీలనలో ఉంది. సభ్యులు కూడా విజ్ఞప్తి చేశారు. అది కొంత వరకు ఉపయోగకరంగా ఉంటుంది. అది యాక్టీవ్ కన్‌సిడరేషన్‌లో తీసుకొంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. చుక్కా రామయ్య గారు అడిగారు.

శ్రీ చుక్కా రామయ్య : మీరు ఇచ్చిన కేసుల వివరాల్లో మిస్సింగ్ కేసులు ఎన్ని రిజిస్టర్ అయ్యాయి, దాంటో ఎన్ని కిడ్‌న్యాప్స్‌గా మారాయి చెప్పాలి.

శ్రీ కె. జానారెడ్డి : డీటేల్డ్‌గా వివరాలు ఇవ్వడానికి నాకు ఒక లెటర్ వ్రాయండి. విడి విడిగా పంపిస్తాను. మొత్తం సమాచారం నాదగ్గర ఉంది. కొడ్నాప్స్, అబ్‌డక్షన్, మిస్సింగ్‌లకు సంబంధించిన పూర్తి సమాచరం కలిసి ఉంది. కిడ్‌న్యాప్స్‌కి సంబంధించి వేరే ప్రశ్న వేస్తే చెపుతాను.

## ఎల్లంపల్లి నిర్వాసితులపై లాఠీ చార్జి

ప్రశ్న నెం. 44 (812)

శ్రీ చేరుపల్లి సీతారాములు :

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) పోలీసులు 24.11.2007 తేదీన ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వాసితులపై లాఠీ చార్జీ చేసిన విషయం వాస్త వమేనా ?

ఆ) అయితే, సంబంధిత అధికారులపై తీసుకున్న చర్యలేమిటి ?

<u>హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి )</u>

అ) లేదండి. కరీంనగర్ జిల్లాలో 24.11.2007 తేదీన ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వాసితులపై పోలీసులు లాఠీ చార్జీ చేసిన సంఘటన ఏదీ జరుగలేదు. అయితే, 144 నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు ఐ.పి.సి. 188 సెక్షన్ క్రింద గుడిపేట గ్రామంల్లో (ప్రాజెక్టు స్థలం) 24 మందిని అరెస్టు చేసి ఆ తర్వాత వారిని బెయిలుపై విడుదల చేయడమయింది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

***

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, అసత్యమని మంత్రిగారు చెప్పడం జరుగుతోంది. ఎల్లంపల్లి నిర్వాశితులపై లాఠీ చార్జ్ జరిగింది. మంచిర్యాల మండలంలో ఏడెనిమిది గ్రామాలకు సంబంధించిన నిర్వాశితుల భూములు ప్రాజెక్టు కట్టడానికని, తీసుకొన్నారు. మా డబ్బు మాకు ఇవ్వండని వారు ఆందోళన కార్యక్రమం చేశారు. ప్రశాంతంగా ధర్నా చేశారు. దాదాపు ఆరు వందల మందిపై పోలీసులు లాఠీ ఛార్జి చేయడం జరిగింది. ఏడెనిమిది మందికి తీవ్రమైన గాయాలు

అయ్యాయి. వారిని హాస్పిటల్స్‌లో అడ్మిట్ చేశారు. నలుగురికి హెడ్ ఇన్‌జూరీస్ అయ్యాయి. మొత్తం 42 కేసులు పెట్టారు. బెయిల్ ఇచ్చారు. మంత్రి గారు లాఠీ చార్జీ జరగలేదని సత్యదూరమైన విషయం చెప్పారు. లాఠీ చార్జీ సంఘటన పత్రికల్లో వచ్చింది. మే 22 వ తేదీన మంచీర్యాల మండలంలో లాఠీ చార్జీ జరిగింది. అదిలాబాద్ జిల్లాలో ప్రజలు వారి సమస్యలపై పోరాటం చేస్తున్నప్పుడు లాఠీ ఛార్జీ చేయడం, బాగా కొట్టడం, రికార్డులకు ఎక్కించకుండా మాకు ఏమీ తెలియదనే పరిస్థితి తెస్తున్నారు. ఇది చాలా అన్యాయమైన విషయం. ఈ విషయంలో మంత్రిగారు సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు 24 వ తేదీన జరిగిన సంఘటన గురించి అడిగారు. అంతకు ముందు, ఆ తరువాత జరిగిన సంఘటనల్లో లాఠీ చార్జీ జరిగి ఉంటే ఉండవచ్చు. కానీ ప్రత్యేకంగా 24 వ తేదీ నాడు సైట్ దగ్గర లాఠీ చార్జీ జరగలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. లాఠీ చార్జీ జరిగిన తరువాత, మీకు లాఠీ చార్జీ జరగలేదని చెప్పాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదు.

ఉ.10.30

ఎన్నో లాఠీ చార్జీలు జరుగుతున్నాయి. ఒప్పుకుంటున్నాం. ఎందుకు జరిగిందో, ఏమిటో, ఎందుకు ఎటువంటి పరిస్థితులలో జరపవలసి వచ్చిందో ఇదే సభలో తెలియజేస్తున్నాం. దానికి గల కారణాలను పరిశీలన చేస్తున్నాం. ఇంకో మాట తమకు తెలియజేస్తున్నాను. ఈ విధంగానే ఇక్కడ తమరు అడుగుతారని నేను పర్సనల్‌గా ఒక 20 సార్లు నేను ఎస్‌పి, డిఎస్‌పి, డిఐజి, ఐజి లకు ఫోన్ చేసి కనీసం ఏమైనా దెబ్బతగిలిందా? లేక మైల్డ్ లాఠీ చార్జ్ చేశారా అని వివరంగా అడిగితే ఎటువంటి విషయం ఆ రోజు జరగలేదని చాలా క్లియర్‌కట్‌గా తెలుసుకోవడం జరిగింది.

మీరు 144 వ సెక్షను గురించి ఒక సారి గుర్తుంచుకోండి. 144 వ సెక్షను రాత్రి కమ్యూనికేట్ చేస్తే అక్కడ విధిస్తే ఉదయం నుండి జనం అక్కడ రావడం, గాదర్ కావడం మొదలు పెట్టారు. అంటే మీరే చెబుతున్నారు, ఈ 144 వ సెక్షను అక్కడ పెట్టినా అక్కడ జనం దానిని ఉల్లంఘించి వారు అక్కడ గాదర్ అవుతున్నా అక్కడ ఎవరూ చప్పుడు చేయలేదని మీరే చెబుతున్నారు. మధ్యాహ్నం 1 గంట 11 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటలక వరకూ ధర్నా చేస్తూ, సత్యాగ్రహం చేస్తూ వారు కూర్చున్నారు. నిజానికి ఈ 144 వ సెక్షను ఉన్న తర్వాత ఈ విధంగా చేయడానికి వీలు లేదు కదా? అయినప్పటికీ 8 గంటల వరకూ ఏమీ చేయకుండా, 6 గంటలకు వారిని తీసుకు వెళ్లడానికి ప్రయత్నం చేయడం జరిగింది. వాళ్లు అక్కడ టెంట్సు వేసి అక్కడే మకాం వేస్తామని వారు ఆ సాయంత్రం 6 గంటలకు కూడా వెళ్లడానికి సిద్ధపడలేదు. అలాంటప్పుడు ఆ 6 గంటలకు వారందరినీ పట్టుకుని వ్యాన్లల్లో ఎక్కించడానికి ప్రయత్నించడం జరిగింది. పోలీసు మూకుమ్మడిగా పోయి, వారందరినీ బలవంతంగా వ్యాన్లల్లో ఎక్కిస్తున్న సందర్భంలో చాలా మంది పరిగెత్తారు. అప్పుడు అంతకు ముందే 24 మంది మీద కేసులు ఉన్నాయి కాబట్టి వారినే అరెస్టు చేయడం జరిగింది. ఆ తర్వాత పేపర్లలో చూశాం లాఠీ చార్జ్ అని. ఒక పేపర్లో లాఠీ చార్జ్ ఉన్నట్లుగా లేదు. మరి దీనిని ఏమంటారు? మీరిచ్చిందే ఇది . సభ్యుల దగ్గర నుంచి తీసుకున్నదే సార్ ఈ పేపరు. ఇవన్నీ కూడా. (గౌ.సభ్యులు శ్రీ చేరుపల్లి. సీతారాములను ఉద్దేశించి)మీరు ఇచ్చిన సమాచారమే. ఏదైతే వారి దగ్గర

ఉన్న సమాచారమే పేపర్లలో ఉన్న పత్రాలే వారి దగ్గర ఉన్న పత్రమే నేను తీసుకున్నాను. అంటే నేను కూడా తెప్పించుకోవచ్చు .

శ్రీ చేరుపల్లి. సీతారాములు : అధ్యక్షా, మా దగ్గర సిడిలు కూడా ఉన్నాయి.

శ్రీ కె. జానా రెడ్డి : ఓకే. ఈ 24 వ తేదీ నాడు లాఠీ చార్జ్ చేసి, తలకాయలు పగిలినట్లుగా ఉంటే దానిపైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

ఇంకొక విషయం అధ్యక్షా, 'శ్రీపాద, ఎల్లంపల్లి నిర్వాసితులు తమకు పూర్తి స్థాయిలో పునరావాసం ప్యాకేజ్ అమలు చేయాలని, గతంలో తమతో ప్రభుత్వం తీసుకున్న ఒప్పందాన్ని యథాతథంగా అమలు చేయాలని ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ ఈ సంఘటన జరిగింది. 144 వ సెక్షను విధించి ఉన్న నిషిద్ధ ప్రాంతంలో భారీ సంఖ్యలో నిర్వాసితుల పరిరక్షణ సమితి నేతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు.' లాఠీ చార్జ్ అనంతరం పలువురిని అరెస్టు చేసి పోలీసులు తీసుకు వెళ్లడంలో, మంచిర్యాల, జగదల్పూర్ జాతీయ రహదారిపై నిర్వాసితులు కొందరు రాస్తా రూకో జరిపారు. పెద్ద ఎత్తున పోలీసులు మొహరించి ఆందోళన చెల్లాచెదురు చేశారు. ఇదిలా ఉండగా పరిరక్షణ సమితి అధ్యక్షులు డా. రఘునందన్, తదితరులు పోలీసుల అదుపులోనే ఉన్నారు. వారిని అరెస్టు చేస్తే నిరాహార దీక్ష చేస్తామని అంతకు ముందే ప్రకటించడం జరిగింది. 'ఇది ఒక పేపర్ రాసింది. ఇంకొకపేపర్ల లాఠీచార్జ్ ఉండదు. ఈ పేపర్లలోని అంశాల ఆధారం అనే దానికంటే , ప్రభుత్వం ఇంతగా చెబుతున్నప్పటికీ, అక్కడ లాఠీ చార్జ్ జరిగి, జనం చూసి ఉంటే, నేను ఇప్పుడు చెప్పింది తప్పు అయితే, ప్రజలు ప్రభుత్వాన్ని ఏం అర్థం చేసుకుంటారో చేసుకోనీయండి. ఒక వేళ మా వాళ్లు ఇచ్చిన సమాచారం తప్పు అయితే, ఏ విధంగా చర్యలు తీసుకోవాలో అలా తీసుకుందాం. ఉన్న వాస్తవాన్ని మీకు తెలియజేశాం. సిడి ఉంటే నాకు పంపించండి. దానిని పరిశీలించిన తర్వాత దానిపైన తప్పని సరిగా యాక్షన్ ఉంటుంది. ఆ తర్వాత మళ్లీ ఒకసారి సమాధానం చెబుతాను.

(అంతరాయం )

శ్రీ చేరుపల్లి. సీతారాములు : అదంతా తప్పుడు సమాచారం అధ్యక్షా. ఇప్పుడు ఏమైనా కేసులు పెట్టి ఉంటే వాటిని రద్దు చేస్తారా? ఈఅదే విధంగా లాఠీ చార్జ్ చేసి, కేసులు పెట్టి, తప్పుడు సమాచారం ఇస్తే, అటువంటి వారిపై ఏమైనా చర్యలు తీసుకుంటారా? భవిష్యత్తులో అకారణంగా, చట్ట విరుద్ధంగా లాఠీ చార్జ్ చేసి, రికార్డులకు ఎక్కించకుండా చేసేలాంటి అక్రమాలు జరుగకుండా ఏమైనా చర్యలు తీసుకుంటారా? ఈ విషయంలో మంత్రి గారు సమాధానంవ చెప్పాలి.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, భవిష్యత్తులొ జరుగగుండా అంటే, ఇప్పుడు జరిగితే కదా? ఇప్పుడు జరగలేదనే చెబుతున్నా. ఎప్పుడు జరిగినా, ఎప్పుడు తప్పుడు సమాచారం ఇచ్చినప్పటికీ , లేదా తప్పుగా వ్యవహరించినా తప్పని సరిగా యాక్షన్ ప్రభుత్వం తీసుకుంటుంది. మీ వద్ద ఉన్న సిడి ని నాకు అందించండి. తర్వాత నేను ఇంకొక ఏజెన్సీ ద్వారా ఎంక్వయిరీ చేయించి అటువంటి సంఘటన జరిగి ఉంటే తప్పని సరిగా యాక్షను తీసుకుంటాను. ధర్నాలు, సత్యాగ్రహాలు జరిగినచోట్ల ప్రభుత్వం వారు చాలా ఆవేదనతో, ఆవేశంతో వారు చేశారనే భావంతో వాటిని పరిశీలించి ప్రభుత్వం ఇప్పటికే వారిని వదలి పెట్టడం జరిగింది. ఆ విధంగానే మీ వద్ద రిప్రజెంటేషను ఉంట్లే

ఇంతకు ముందు పరిశీలించిన విధంగానే పరిశీలించడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అలాగే, పోలీసులు అతిగా, చట్ట విరుద్ధంగా ప్రవర్తించి వుంటే వారిపై తపపని సరిగా యాక్షను తీసుకోవడం జరుగుతుంది. మీరు చెప్పిన విధంగా సిడి పంపిస్తే మాకు ఇది టెస్టు కేసులా ఉంటుంది. మా ఆఫీసర్సు ఇక ఇటువంటి తప్పు సమాచారం ఇవ్వకుండా ఉండటానికి అవకాశం ఉంటుంది. దానిని పంపిస్తే మీరు మాకు సహకరించినట్లు అవుతుంది.

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, ఆ ప్రాంతానికి చెందిన వాడిని. అక్కడ ఆ సంఘటన జరిగింది, కాబట్టి కావాలంటే సాక్ష్యాధారాలతో సంపూర్ణమైన నివేదికను తయారు చేసి హోం మంత్రి గారికి మీ ద్వారా ఇస్తాను. వారిపై చర్యలు తీసుకోవాలి. ఇది ఎల్లంపల్లిం అన్నది తెలంగాణా, ఆంధ్రాలో చాలా ప్రాముఖ్యత కలిగినటువంటిది. మంత్రి గారు కూడా ఉన్నారు. ఒక్క ఎల్లంపల్లిలోనే రూ. 359 కోట్లు ఈఅంచనాలకు మించి కాజేశారు. వాళ్లు అక్కడ ఆందోళన చెందుతున్నారు. అక్కడ 144 వ సెక్షన్ పెడతారా? , లాఠీ చార్జ్ చేయిస్తారా?

(అంతరాయం )

MR.CHAIRMAN: Your speech will not go on record.

(Interruptions)

Please resume your seat. I have given you out of the way. It is not good on your part.

శ్రీ చేరుపల్లి. సీతారాములు : మంత్రి గారు చెప్పిన సమాధానం బాగా లేదు. అందుకు మేం వాకౌట్ చేస్తున్నాము.

MR.CHAIRMAN: When you have agreed to supply the C.D. and other related material to the Hon'ble Minister, where is the question of staging walk-out?

ఉ.10.40

## SILING UP OF NIZAMSAGAR PROJECT

LCQ No. 41(739) :
SRI B. KAMALAKER RAO

Will the Hon'ble Minister for Major & Medium Irrigation be pleased to state:

a. Whether it has been brought to the notice of the Govt. that water storage capacity of Nizamsagar project is decreasing day by day.
b. If so the reasons therefor.
c. The water storage capacity of the said project at present together with developed ayacut under command.
d. The measures being taken to provide water to full ayacut as envisaged earlier.

MINISTER FOR MAJOR AND MINOR IRRIGATION (SRI PONNALA LAXMAIAH) : ANSWER –

a. Nizamsagar project was constructed in 1931 with a storage capacity of 29.72 TMC. But, the capacity was reduced to 11.80 TMC over a period of 4 decades. Subsequently, the Reservoir capacity has been increased to 17.80 TMC by raising the FRL from 1400.50 ft. to 1405.00 ft.
b. The Storage capacity got reduced due to siltation in the Reservoir.
c. The present storage capacity of the proect is 17.80 TMC at FRL + 1405.00 Ft and total ayacut under the command is 2,31,339 acres.
d. Out of 2,31,339 Acres ayacut 1,16,000 Acres is tagged on to the following LI Schemes.

1. Alisagar Lift Irrigation scheme form Godavari River to supplement D/50 to D/73 for an ayacut of 53,793 acres. The scheme is completed and functioning.
2. Agrula Rajaram & Gutpa Lift Irrigation Scheme from Godavari river to supplement D/74 to D/82 for an ayacut of 38,792 acres is nearing completion.
3. (11) Nos. of APSIDC Lift Irrigation schemes to supplement 23,415 acres.

SRI . B.KAMALAKER RAO: Sir, I could understand that reduction of the water supply may be due to the siltation. See, this being the culprit, what are the steps that Government is taking? Sir, siltation is the big problem in all the projects. It is also the problem elsewhere I have raised this question last time also. It was not properly answered. Sir they have put sluices walls in every project, no sluice wall has been repaired neither been attended . They have not been repaired for ages and decades. Sir particularly in this case, whether any one has attended to the sluices walls which is supportive for desiltation . Sir, regarding desiltation, we have got lot of avenues where we can reduce the desiltation. Particularly Sir, the failure of such a Government in the state in taking up afforestation in Nizamabad sagar project to prevent silt from catchments area, in spite of the fact that the Central Government is ready to make.

MR.CHAIRMAN : You put supplementary

SRI.B. KAMALAKER RAO: Supplementary is that. Why not the Government is taking the funds from central Government doing the afforestation, so as to get the reply to the siltation. That is my question Sir. See we have got lot of avenues for controlling the desiltation. See this is one of the avenues, where the Central Government is coming forward to attend to our Government, but our Government is not able to take the help of the Central Giovernment and their funds; that is one of the solution sir and the other solution is, there is Navy; Navy is ready to give their swimmers to come and see the sluices. Are we taking the help of navy when they are ready? Then, why are we not ready to attend to

the sluice repair Sir? This sluice repairs is a big issue. If they are repaired, we will be controlling. This Government or earlier Government, no one is taking care of this aspect of issue Sir. I have got many issues.

MR.CHAIRMAN: it is not coming to supplementary, Instead of Minister he is telling. You are giving more details to the Minister before he is starting

శ్రీ చుక్కా రామయ్య : హైదరాబాదుకు కృష్ణానది నుంచి మనం వాటరు తీసుకుంటున్నాము కాబట్టి ఇప్పుడు సింగూరు నుంచి వచ్చే ప్రవాహాన్ని నిజాం సాగర్‌కు ఇచ్చినట్లయితే ఆ ప్రాంతమునకు ఇచ్చినట్లయితే ఇరిగేట్ కావడానికి అవకాశం వుంటుంది. ప్రభుత్వం సింగూరు యొక్క నీటి ప్రవాహన్ని నిజాం సాగర్‌కు ఇవ్వడానికి సిద్దపడుతున్నదా అని అడుగదలచుకున్నాను.

శ్రీ ఆర్. వెంకటరాం రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు వున్న సెషన్స్‌లో కూడా ఈ విషయం చర్చించడం జరిగింది. నిజాంసాగర్ ప్రాజెక్టుకు తాత్కాలిక ప్రాతిపధిక మీద సింగూరు డ్యాం యొక్క నీటిని జి.ఓ. 93ను మాడిఫై చేసి నిజాంసాగర్‌కు నీరు అందించడానికి మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రెండవది నిజాంసాగర్ ప్రాజెక్టుకు శాశ్విత ప్రాతిపధిక ఒకవేళ దానికి నీరు అందించడానికి చేవేళ్ల ప్రాణహిత ప్రాజెక్టు, మిగితా ఇరిగేషన్ ప్రాజెక్ట్సు నుంచి ఏమైనా డైవర్సన్‌కు అవకాశమున్నదా, రెండవది సభ్యులు చుక్కా రామయ్య గారు అడిగినట్లు మెదక్ జిల్లాకు అందిస్తున్నటువంటి యాభై వేల ఎకరాల భూమికి కాకుండ, సింగూరు ప్రాజెక్టు, నిజాంసాగర్ ప్రాజెక్టుకు,వేరే ఇరిగే షన్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి ఏమైనా అవకాశం వుందా. కృష్ణావాటర్ పుష్కలంగా వుంది కాబట్టి, హైదరాబాదుకు నీటిని తరలిస్తున్నాం కాబట్టి, ఇంకొకటి సార్ మంత్రి గారు చెప్పారు అలీ సాగర్ నుండి అప్ డౌను గుప్పు రిజర్వాయర్ వరకు కేవలం లక్షా పదహేను వేల ఎకరాలు మాత్రమే వున్నది. మిగితా లక్షా పదహేను వేల ఎకరాలు బాగు చేయవలసిన అవసరం ప్రభుత్వానికి వుంది కాబట్టి మరి ఈ కార్యక్రమాన్ని చేపడతారా అని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ డి. రాజేశ్వర రావు : సార్ మాది నిజామబాద్ జిల్లా, మి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను, స్లూయిస్‌ల రిపేర్ చేయకపోవుట వలన చాలా వరకు నీరు బయటకు పోతుంది. 400 కోట్ల రూపాయల తో కెనాల్స్‌ని రిపేరు చేయిస్తున్నారు, త్వర గా ఈ స్లూయిస్‌లు రిపేరు చేయించి నీరు వృధా కాకుండా, సిల్ట్ తీసివేసి ఇంకా వాటర్ కెపాసిటిని పెంచుకోవడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని కోరుతున్నాను.

శ్రీ పి. లక్ష్మయ్య ః గౌరవ సభ్యులు కమలాకర్ రావు గారు ఈ అపార్ స్టేషన్ గురింగి, సిల్‌టేషన్ గురించి తరువాత అవసరమైతే నేవీ చర్యల గురించి కూడా ప్రస్తావించారు. ధన్యవాదాలు. నిజాం సాగర్ ఆయకట్టు పరిరక్షించడం కోసమే దాదాపు 50 శాతం ఆయకట్టు ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా సప్లిమెంటేషన్ చేయడం జరుగుతున్నదని సమాధానం స్పష్టంగా చెప్పడం జరిగింది. మిగితా లక్షా పదిహేను ఎకరాలకు గాను సాదారణముగా వచ్చే నీటి ప్రవాహం తరువాత సింగూరు నుంచి నీటిని విడుదల చేయడం తోటి, దీనిని శాశ్విత ప్రాతిపధికపైనా భూములకు నీటిని సరఫరా చేసే పరిస్థితి వుంది. ఇక పోతే సిల్‌టేషన్ విషయములో లేటెస్టుగా 1987లో సర్వే చేయించడం జరిగింది.

సిల్‌టేషన్ ఏమి కానట్టుగా మనకు సమాచారం వుంది. అయినప్పటికి కూడా ఈ సిల్‌టేషన్ ఆపడానికి పైన చెక్ డ్యాంలు గాని, అఫార్‌స్టేషన్ గాని ఈ సలహాలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో పథకాలను తయారు చేసి కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం పంపిస్తామని నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా స్లూయిస్‌లు పనిచేయడంలేదనే మాట అంటున్నారు.ఈ స్లూయిస్‌లు వున్నవాటిల్లో కేవలం కొన్ని మాత్రమే పనిచేయడం లేదనేది సమాచారం. అది ప్రతి సంవత్సరం రిపేర్సులో తీసుకునే చర్యలో భాగంగా బడ్జెటులో ప్రత్యేకంగా నిదులు కేటాయిస్తున్నాం . అవి ప్రత్యేకంగా ఈ స్లూయిసులు పనిచేయనట్టి వాటిని వేంటనే రిపేరు చేయడానికి అవకాశానికి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ రకంగా, వారు అడిగిన సమాధానం ఇవ్వడం జరిగింది. అదే విధంగా గౌరవ సభ్యులు చుక్కా రామయ్య గారు హైదరాబాదు వాటరు గురించి, సింగూరు గురించి, మరి నిజాం సాగర్ గురించి కూడా ప్రస్తావన చేయడం జరిగింది. ఇది ప్రభుత్వ పరిశీలనలో వుంది అని తెలియజేస్తున్నాను. సింగూరు నుంచి హైదరాబాదుకు వాటర్ సప్లై విషయం గురించి మరో సారి చర్చించడం కోసం మార్చి 5వ తేదిన ఒక ప్రత్యేక సమావేశాన్ని ఈ Inter Departmental meeting ఉన్నతాధికారులతో ఏర్పాటు చేయడం జరిగింది. అట్లాగే శ్రీ వెంకట రామి రెడ్డి గారు చెప్పిన జి.ఓ. నెం . 93 కూడా ఈ పరిధిలోనికే వస్తుంది కాబట్టి దీనిని మార్చి 5వ తేది తరువాత సభ్యుల దృష్టికి ప్రభుత్వ చర్యలను తప్పని సరిగా తెలియజేస్తానని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ ఆధునీకీ కరణ కార్యక్రమాల గురించి సభ్యులు రాజేశ్వర రావు గారు అడిగినారు. ప్రభుత్వం వద్ద ఈ ప్రతిపాదన పరిశీలనలో వుంది. తుది తీర్పు ప్రభుత్వం కొద్ది రోజులలో ఇవ్వడం జరుగుంది. ఆ తరువాత ఈ ఆధునీకీకరణ కార్యక్రమాలు జరుగుతాయి.

ఉ.10.50

శ్రీ ఆర్. వెంకట రామారెడ్డి :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సింగూర్ డ్యాం క్రింద నీళ్లు వస్తున్నాయని చెబుతున్నారు. పది సంవత్సరాలుగా సింగూర్ నుండి వచ్చిన వాటర్ ఎంత? ఇది వరకు ఖరీఫ్ సీజన్‌లో నిజాంసాగర్ నాటు పడ్డది ఎంత కాబట్టి దీనికి శాశ్వత పద్దతిలో ఏదైనా కార్యక్రమం చేపట్టాలని మరొక్కసారి మనవి చేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- నిజాంసాగర్ ఆయకట్టు పర్యవేక్షణకు వాళ్లు ప్రస్తావిస్తున్న అంశం ఆ దృష్టితోనే ఇప్పటి వరకు కార్యక్రమాలు చేపట్టినారు . రెండవది నిజాంసాగర్‌కు 1999-2000 లోపట నాలుగు TMCలు, 2000-2001లో 3.11 TMCలు, 20012002లో 2.6 TMCలు, 2003-2004లో 3.6 TMCలు, 2005-2006లో 7.2 TMCలు , 2006-2007లో 7.3 TMCలు, 2007-2008లో ఇప్పటి వరకు 4.3 TMCల నీటిని నిజాంసాగర్‌కు తరలించడం జరిగింది . అదే విధంగా ఈ ఆయకట్టు ఏదైతే ఉందో 1999-2000 లోపట ఖరీఫ్ లోపట ఒక లక్ష యాభై వేలు, రబీలో ఒక లక్ష అరవై వేలు . 2000-2001లో లక్ష ఒక వెయ్యి, రబీలో యాభై ఏడు వేలు, 2001-2002 ఖరీఫ్‌లో 65 వేల 900, 2003-2004లో 60 వేలు ఖరీఫ్‌లో, రబీలో ఒక లక్ష, అదే విధంగా 2005-2006లో రబీలో 1 లక్ష 30 వేలు, 2006-2007లో అత్యధికంగా ఈ ప్రాజెక్టు క్రింద Rs.1,30,000/-ఖరీఫ్‌లోనూ, Rs.1,50,000/-రబీలోను అంటే దాదాపు 2 లక్షల 80 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరిగింది. అదే విధంగా 2007-2008లో 70 వేలు ఖరీఫ్‌లో, 80 వేలు అంచనా వేసినారు.

## ఎస్.ఎల్.బి.సి. ప్రాజెక్టు పనులకు యంత్రాలు

ప్రశ్న నెం. 42(1025)

సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, జల్లి విల్సన్, పోచింరెడ్డి సుబ్బారెడ్డి

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-

అ) ఎస్ఎల్బిసి ప్రాజెక్టు నిర్మాణ పనుల కోసం ఇతర దేశాల నుండి యంత్రాలను కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, కొనుగోలు చేసిన యంత్రాల విలువెంత?

ఇ) సదరు కొనుగోలుపై 300 కోట్లకు మించి విలువ చేసే రాయితిని ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

### భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య )

అ) అవునండి

ఆ) రూ.463.08 కోట్లు

ఇ) లేదండి

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాకూడదు .

★★★

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి:- అధ్యక్షా, 300 కోట్లు రాయితీ వచ్చినట్లు మాకు సమాచారం వచ్చింది . మంత్రిగారేమో మరి లేదన్నారు . నాలుగవ ప్రశ్నకు సమాధానం ఉత్పన్నం కాదు అని చెప్పారు . అసలు ఉత్పన్నం కాకూడదు అని అన్నారు . సరే అది ఎంత వాస్తవమో, ఆ డబ్బు రాయితీ వచ్చిందనేది అక్కడ ఉన్నటువంటి జనాన్ని కపాజెక్టు దగ్గరకు వెళ్లి మేం సర్వే చేశాము. దాంట్లో వాస్తవం లేకుంటే ఆ విషయం బయటికి రాదు . ఎందుకంటే ఎక్కడైనా అంతో ఇంతో బయట పడుతుంటది కాబట్టి అక్కడికి వెళ్లినప్పుడు చెబుతుంటారు . ఆ ప్రాజెక్టుల మీద ప్రత్యేకంగా తిరగడం జరిగింది కాబట్టి 300 కోట్ల విషయం కాంట్రాక్టరు నుంచి తగ్గించేటటువంటి ప్రయత్నం ఏమైనా జరుగుతుందా అనేది కూడా ఒకసారి మంత్రిగారు మీ ద్వారా చెప్పవలసిందిగా మీద్వారా నేను కోరుతున్నాను . ఇక్కడ 1983 లో ఈ ప్రాజెక్టు ప్రారంభిస్తే ఇంతవరకు కూడా అది పూర్తి కాకపోవడానికి కారణాలేంటి? సర్వేయర్లు లేరని ఒక పాయింటు అక్కడ వచ్చింది . అంటే భూసేకరణ చేసే దాంట్లో చాలా జాప్యం జరుగుతుంది, సర్వేయర్లు అక్కడ లేరు అన్నారు . మరి ఆ భూసేకరణ జాప్యం లేకుండా తొందరగా చేయడానికి ఎలాంటి చర్యలు చేపట్టి యున్నారు అని గౌరవ మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను .

శ్రీ జల్లి విల్సన్:- అధ్యక్షా, ఇటువంటి యంత్రాలను తయారు చేయడంలో, సప్లై చేయడంలో మన ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి BHEL కు సామర్థ్యం ఉంది . కానీ ఇటువంటి అవకాశం

ఈ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదు? అలాగే ఇటువంటి అవకాశాలు ఇచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవలసినటువంటి అవసరం ఉన్నదా లేదా? అలాగే ఇటువంటి అవకాశం ఉన్నప్పుడు ఇతర దేశాల నుంచి తెప్పించుకోవలసినటువంటి అవసరం ఏం వచ్చింది .

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి :- అధ్యక్షా, మీద్వారా మంత్రి గారిని అడిగేది ఏంటంటే సెంట్రల్ గవర్నమెంటులో ఏదైనా స్టేట్ అగ్రికల్చరల్ ఎక్విప్‌మెంటు ఇంపోర్టు చేసినప్పుడు డ్యూటీ exemptions అనేది ఒక పాలసీ ఉంది . ఈ కాంట్రాక్టర్సు గవర్నమెంటు నుంచి ఫుల్ ఫ్లెడ్జ్‌డుగా బిల్లులు క్లైం చేస్తూ అగ్రికల్చరల్ ఎక్విప్‌మెంటు అగ్రికల్చర్‌కు యూజ్ చేస్తున్నామన్నారు. ఈ ఎక్విప్‌మెంటు మీద డ్యూటీ exemptions అడిగి ఆ duty exemptions ఏవైతే తీసుకుంటున్నారో అవి డైరెక్టుగా కాంట్రాక్టర్సు అకౌంటులోకి వెల్తున్నాయి . ఇదొక్కసారి మంత్రిగారు పరిశీలించి సెంట్రల్ గవర్నమెంటు నుంచి వీళ్ల ఎక్కడైతే ఏస్టేట్‌లో అయితే వీళ్లు ఎక్విప్‌మెంటు రిలీజ్ చేసుకున్నారో అక్కడ duty exemptions ఏమైనా claim చేశారా దాన్ని ఒక్కసారి పరిశీలిస్తే కాంట్రాక్టర్లు ఏమైనా బెనిఫిట్ పొందారా అన్నది తెలుస్తుంది . ఆ విధంగా కాంట్రాక్టర్లు ఏమైనా బెనిఫిట్ పొందితే గవర్నమెంటు అది రికవరీ చేయాల్సిన అవసరం ఉన్నది అధ్యక్షా.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- గౌరవ సభ్యులు సుబ్బారెడ్డిగారు మొదట అనుబంధ ప్రశ్న వేస్తూ ప్రాజెక్టు దర్శించామన్నారు. చాలా ధన్యవాదాలు. ఎన్ని ఎక్కువ సార్లు తిరిగితే అంత బాగుంటుందని కోరుకునే వాన్ని నేను . చాలా సంతోషం.

(అంతరాయం)

అధ్యక్షా, ఇది ఎవరో ఎక్కడో అన్నారు అని చెప్పి పత్రికలలో ఇంత పెద్ద ఎత్తున ప్రచారం చేసే పద్ధతి ఇది ప్రభుత్వం మీద బురద చల్లడానికే తప్ప ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదు. ఎందుకంటే చాలా స్పష్టంగా కేంద్ర ప్రభుత్వం 1986లో అ తర్వాత 8.1.2004లో దీనికి exemption ఇచ్చారు అధ్యక్షా .

<u>Exemption to water supply projects:</u> Exemption to water supply projects of agriculture industrial use in ¯exercise of the powers conferred by sub-section 1 of Sec.25 of the Act,1962 , the Central Government being satisfied that it is necessary in the public interest to do so hereby exempts water supply projects. It is a water supply project. కాబట్టి దీని మీద కస్టమ్స్ డ్యూటీ లేదు అనేది చాలా స్పష్టంగా 2004 జనవరిలోనే మరింత వివరంగా కేంద్ర ప్రభుత్వం అందించింది. వాస్తవం ఈ రకంగా ఉంటే వాళ్లు ఏదో exemption కు వాళ్లు ఏదో సర్టిఫికేట్ ఇస్తున్నట్టుగా అది వాళ్లు ఎగ్గొడుతున్నట్టుగా, వాళ్లు మిగిల్చుకున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం వాళ్లకేదో ఇస్తున్నట్లుగా ఈ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు అధ్యక్షా, ఇది చాలా బాధాకరం . ఇది ఒక్కటే కాదు ఈ జలయజ్ఞం మొదలైన తర్వాత అన్ని రకాలుగా ఇలాగే చేస్తున్నారు, ఏది ఏమైనా ఇది పూర్తి చేస్తాము .

(అంతరాయం)

నేనేం తప్పు దారి పట్టించాల్సిన అవసరం కానీ ఆగత్యం కానీ లేనే లేదు. తప్పు దారి పట్టించేది self interest ఉన్నవాళ్లు ఏదైనా పడతారేమో కానీ ప్రభుత్వ పరంగా బాధ్యతాయుతమైన మంత్రిగా Actతోటి, exemptions తోటి ఇచ్చేది . ఏ జిల్లాలో అయితే ఇరిగేషన్ ప్రాజెక్టు వస్తున్నదో ఈ జిల్లాలో ఈ ఇరిగేషన్ ప్రాజెక్టు వస్తున్నది, దీనికి ఎక్విప్‌మెంటు అవసరం ఉంది అని చెప్పి మాత్రమే జిల్లా కలెక్టర్లు సర్టిఫికేటు ఇవ్వాలి . అందులో తప్పేముంది అధ్యక్షా? కస్టమ్స్ వాళ్లకు ఎవరు చెప్పాలి? ఏ

జిల్లాలో అయితే ఈ ప్రాజెక్టు వస్తున్నదో ఆ జిల్లా కలెక్టరు కస్టమ్స్ అధికారులకు ఒక సర్టిఫికేటు మరియు లెటరు ఇవ్వవలసిన అవసరం ఉన్నది .

ఉ. 11.00

ప్రభుత్వ పరంగా అది ఇవ్వాల్సి ఉంది. దీంట్లో ఆరోపణలు చేయాల్సిన అవసరం ఏమిటి? ఎక్సైజ్ డ్యూటీ అదనంగా ఇవ్వలేదు. వారు సప్లై చేసి వాటిపైన, నిర్మాణ సంస్థలు టెండర్లు వేసే వాటి పైన, అన్ని అంశాలను పరిశీలన చేసి, ప్రభుత్వం ఆలోచన చేసింది. ఇంటర్నల్ బెంచ్ మార్క్‌లో ఈ ప్రొవిజన్ పెట్టారు. అవసరం లేకపోయినా సమాధానం చెపుతున్నాను. 1983లో టన్నెల్ ప్రతిపాదన చేయడం జరిగింది. ఆనాటి నుండి, రాజశేఖరరెడ్డి గారు జలయజ్ఞం కార్యక్రమాలు మొదలు పెట్టే వర కు, ఈ శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా, నీటిని గురుత్వాకర్షణ శక్తితో తీసుకువచ్చే పద్ధతికి మోక్షం దొర కలేదు. అది కలగానే మిగిలింది. ఇప్పుడు దాదాపు రెండు వేల కోట్ల పైచిలుకు సొమ్ముతో ఈ కార్యక్రమం చేయడం జరుగుతోంది. బి.హెచ్.ఇ.ఎల్. వంటి మన సంస్థలకు మ్యాన్యుఫాక్చరింగ్‌కి ఇస్తే బాగుంటుందని అన్నారు. ఈ సొరంగ మార్గం ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పొడవైన మార్గం. ఈ మిషన్స్ తయారు చేసే సంస్థకు 60సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవం ఉంది. చరిత్రలో కూడా ఎక్కడా ఇంతపెద్ద మిషన్ తయారు చేయలేదు. ఈ మిషన్ 1400టన్నుల బరువు కలిగి ఉంది. అందుకే బి.హెచ్.ఇ.ఎల్. లాంటి వారికి ఇవ్వలేదు. స్థానికంగా ఉండే అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రోత్సహించడానకి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది.

శ్రీ సింగం బసవపున్నయ్య : మంత్రి గారు చాలా పెద్ద ప్రాజెక్టు గురించి చెపుతున్నారు. లెజిస్లేచర్స్‌ని గ్రూపులు గ్రూపులుగా తీసుకువెళ్లి ఒకపర్యాయం ఈ ప్రాజెక్టులన్ని చూపిస్తే బాగుంటుంది. మేము కూడా అప్రిషియేట్ చేస్తాము. పెద్ద పెద్ద ప్రాజెక్టులు చూపించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : పెద్దలు చాలా మంచి సలహా ఇచ్చారు. తప్పకుండా తీసుకు వెళతాము.

మిస్టర్ ఛైర్మన్ : తప్పనిసరిగా తీసుకు వెళతామని అంటున్నారు. కూర్చోండి. తీసుకువెళతా మన్నా కష్టమేనా?

**ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరత**

ప్రశ్న నెం. 45(1202) శ్రీ ఎల్లారెడ్డిగారి శివరామి రెడ్డి, శ్రీ జి. తిప్పేస్వామి

గౌ.ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.

అ) అనంతపూర్ జిల్లా, ఉరవకొండ మండలం, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల కొరత వున్న విషయం

వాస్తవమేనా.

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ వనమా వెంకటేశ్వరరావు )

అ) అవునండి.

ఆ) మొత్తం 9 పదవులకు గాను, ప్రస్తుతం 5 మంది డాక్టర్లు పనిచేస్తున్నారు. మిగిలిన పద వుల కోసం

కాంట్రాక్టు ప్రాతిపదికపై నియమించడానికి ప్రకటనను ఇవ్వడమయింది.

*******

శ్రీ ఎల్లారెడ్డిగారి : అధ్యక్షా, ఉరవకొండ హెడ్ క్వార్టర్స్. 50 కి.మీ.ల వరకు మెయిన్ ఆసుపత్రి లేదు. ఇప్పటి వరకు 9 పోస్టులకు గాను ఒక పోస్టు ఫిలప్ చేశారు. అది కూడా డెప్యుటేషన్‌పై రాయదుర్గంలో పనిచేస్తున్నారు. ఒకతను కాంట్రాక్ట్ బేసిస్‌లో పనిచేస్తుంటే రీసెంట్‌గా ట్రాన్స్‌ఫర్ చేయగా అతను వేరే దగ్గర పనిచేస్తున్నారు. అక్కడ ధర్నాలు అవి చేస్తుంటే, అదన్ని మళ్లీ ఇక్కడే వేయడం జరిగింది. మిగిలిన ఇద్దరిలో ఒకరు గుంతకల్ నుండి, ఒకరు వజ్రకరూర్ నుండి డెప్యుటేషన్‌పై వచ్చి పని చేస్తున్నారు. కాన్‌స్టిట్యుయెన్సీ హెడ్ క్వార్టర్స్ అయిన, కనీసం ఒక డాక్టర్ అక్కడ లేకపోవడం దురదృష్టకరం. అక్కడ కాట్స్, బెడ్స్ చాలా తక్కువగా ఉన్నాయి. వెనుకబడిన ప్రాంతమైన ఉరవకొండలో డాక్టర్లు హాస్పిటల్ ఫెసిలిటీలు లేకపోవడం చాలా దురదృష్టకరం. డెంటల్ డాక్టర్ ఒకరు ఉన్నారు. ఆమె కూడా అప్పుడప్పుడు వచ్చి వెళ్లే పరిస్థితి ఉంది. రీసెంట్‌గా ఎంతో మంది డాక్టర్స్‌ని రిక్రూట్ చేస్తున్నా, కనీసం ఇద్దరు, ముగ్గురు డాక్టర్లను కూడా ఈ ప్రాంతాల్లో వారు వచ్చి పనిచేసే పరిస్థితి లేదు. హెడ్ నర్స్, ఎ.ఎన్.ఎమ్. డ్రైవర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అక్కడ బిల్డింగ్ మాత్రమే కనిపిస్తున్నది. డాక్టర్స్ లేరు. మేజర్ ఆపరేషన్స్ చేసే పరిస్థితి లేదు. స్పెషలిస్టులు లేకపోవడం వల్ల, ఫ్యామిలీ ప్లానింగ్, స్టెరిలైజేషన్ తప్ప, ఆపరేషన్స్ జరగడం లేదు. కనీసం సెపరేట్ లేబర్ రూం కూడా లేదు. డెలివరీ కేసులు కూడా అడ్మిట్ చేసుకోకపోవడం వల్ల 50 కిమీ దూరంలో ఉన్న ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. ఈ ఆసుపత్రిని 30 పడకల నుండి 50 పడకలకు పెంచి డాక్టర్స్‌ని ఫిలప్ చెయాలని మంత్రిగార్ని కోరుతున్నాను. అత్యంత వెనుక బడిన ప్రాం తమైన ఉరవకొండతోబాటు, మడకశిర, కళ్యాణదుర్గం, రాయదుర్గం వంటి ప్రాంతాలకు వెంటనే డాక్టర్లను నియమిం చాలని కోరుతున్నాను. డాక్టర్స్ స్టేట్ వైడ్‌గా పిలుస్తున్నారు. హైదరాబాద్‌లో ఇంటర్వ్యూలు పెడుతున్నారు. అలా కాకుండా డిస్ట్రిక్ట్ వైజ్‌గా తీసుకొని , ఆ డిస్ట్రిక్ట్‌లో వారికి ఎక్కడ విల్లింగ్ ఉందని, అడిగి తీసుకొంటే తప్పకుండా తీసుకోవచ్చని తెలియజేస్తున్నాను. డాక్టర్లకు ఇచ్చే జీతాలు చాలా తక్కువగా ఉన్నాయి. కాబట్టి, వాటిని రూ.30,35 వేలకు పెంచగల్గితే వారు పనిచేయడానికి ఉత్సాహం చూపిస్తారు. పేద ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం కాపాడే పరిస్థితి ప్రభుత్వానికి ఉంటుందని తెలియజేస్తున్నాను.

ఒక గౌరవ సభ్యుడు : అధ్యక్షా, అనపర్తిలో కూడా ఇదే పరిస్థితి ఉంది. అక్కడ వైద్య విధాన పరిషత్ ద్వారా 30 పడకల ఆసుపత్రి ప్రారంభమై సంవత్సరమైంది. అక్కడ ఇరుగురు డాక్టర్లకు గాను ఒకే ఒక డాక్టరు పనిచేస్తున్నారు. ఒక్క నర్సు మాత్రమే ఉంది. డాక్టర్ల జీతాలు తక్కువగా ఉండడం వల్ల డాక్టర్లు ఉద్యోగానికి రావడం లేదు. కాంట్రాక్ట్ బేసిస్‌పై తీసుకొన్న వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ చేస్తూ ఆ సర్వీసుతో వారు పి.జి. చదవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి, ఇటువంటి అవకాశం కూడా కాంట్రాక్ట్ బేసిస్, డాక్టర్స్‌కి కల్పించినట్లైతే వారు పి.జి. చేసుకోడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయం ఆలోచించాలని కోరుతున్నాను. ఈ పోస్టులను వెంటనే భర్తీ చేయడానికి గాను డాక్టర్ల జీతాలు పెంచాలి. కాంట్రాక్ట్ డాక్టర్ల సర్వీసెస్ రెగ్యులరైజ్ చేయాలి. అలా చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కిడారి. సర్వేశ్వరరావు : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ల నియామకం జరుపుతున్నా, గిరిజన ప్రాంతాల్లో డాక్టర్లు పనిచేయడానికి ఇష్టము చూపించడం లేదు. గిరిజన ప్రాంతాల్లో డాక్టర్ల నియామకం చేయడానికి ప్రత్యేకమైన చర్యలు ఏమైనా తీసుకొంటున్నారా? తీసుకొంటే అవి ఏమిటి ? తెలియజేయాలి.

ఉ.11.10

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, సభ్యులు శివరామి రెడ్డి గారు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అనంతపురం జిల్లాలో చాలా హాస్పటల్స్‌లో డాక్టర్సు కొరత ఉంది. ఉరవకొండలో .......

శ్రీ వనమా. వెంకటేశ్వర రావు : అధ్యక్షా, ఉరవకొండ హాస్పటల్ లో 5 పోస్టులు భర్తీ చేయడం జరిగింది. ఇంకా ఏవైనా పోస్టులు ఫిలప్ చేయాల్సినవుంటే వాటిని ఫిలప్ చేయడం జరుగుతుంది. క3 సివిల్ సర్జన్ పోస్టులు భర్తీ చేయడం జరిగింది. కందికల్, ఉరవకొండలలో డాక్టర్సు పని చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ ఎల్లారెడ్డిగారి. శివరామి రెడ్డి : అధ్యక్షా, మా వద్ద మండల హెడ్ క్వార్టర్ నుండి డాక్టర్సును డెప్యూట్ చేయడం జరిగింది.

MR.CHAIRMAN: You are the Government Whip. You have to give importance to the government agenda.

శ్రీ జి. తిప్పే స్వామి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలోం అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడిన ప్రాంతం . దానికి ఉదాహరణ వ్యవసాయకూలీలు ఎక్కువ మంది ఉంటారు. ఉరవకొండ మండలంలో , అన్ని ప్రాంతాలలో కూడా హాస్పటల్సులో డాక్టర్సు కొరత అతి తీవ్రంగా ఉంది. ఈ రోజు ట్రైబల్ ఏరియాలలో ఏవిధంగా డాక్టర్సు కంపల్సరీ పనిచేయాలనే విధంగా పోస్టింగులు ఇవ్వడం జరుగుతోందో అదే విధంగా అనంతపురం జిల్లాలో కూడా తప్పనిసరిగా డాక్టర్సు పోస్టులను ఫిలప్ చేయడమే కాకుండా, తప్పని సరిగా అక్కడ డాక్టర్సును పంపించవలసిందిగా , పోస్టింగ్సు ఫిలప్ చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

MR.CHAIRMAN: This question relates to Uravakonda in Ananthapur district.

శ్రీ వనమా. వెంకటేశ్వర రావు : అధ్యక్షా, తప్పనిసరిగా డాక్టర్సు పోస్టులన్నిటినీ భర్తీ చేసే ప్రయత్నం చేస్తాము.

MR.CHAIRMAN : The remaining questions i.e., Q.No. 46 to 50 are deemed to have been answered. (అనుబంధము)

Now the House is adjourned for fifteen minutes for tea break.

(The House then adjourned at 11.15 a.m. for fifteen minutes for tea break)

ఉ.11.30

**THE HOUSE RE-ASSEMBLED AT 11.30 A.M. WITH HON'BLE CHAIRMAN IN THE CHAIR.**

* * *

**2008 – 09 సంవత్సరమునకు బడ్జెట్ సమర్పణ**

MR. CHAIRMAN : Please take your seats. Now, the presentation of the Budget for the year 2008-09 by Sri Dharmana Prasada Rao, Hon'ble Minister for Revenue.

(చప్పట్లు)

Sir, Members are remembering through golden hand after 23 years, the new budget is coming through this House to the State.

(చప్పట్లు)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : గౌరవనీయులైన అధ్యక్షా, సుమారు 23 సంవత్సరాల తరువాత మళ్లీ ఏర్పడినటువంటి శాసన మండలిలో బడ్జెటును ప్రవేశపెట్టె అవకాశం నాకు రావడం అదృష్టంగానూ, గౌరవంగాను నేను భావిస్తూ, గౌరవనీయులైన అధ్యక్షా, 2008-09 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బడ్జెటును సమర్పిస్తున్నాను. (Budget book (Telugu)) (అనుబంధము)

**బడ్జెట్ పాఠం (అనుబంధము)**

అధ్యక్షా, ఇంతటితో నా ఈ బడ్జెట్ ప్రసంగాన్ని ముగిస్తూ బడ్జెటును సభ వారి ఆమోదానికై సమర్పిస్తున్నాను.

మీకు, సభ్యులకు ధన్యవాదాలు. జైహింద్.

మిస్టర్ ఛైర్మన్ : చాలా సంతోషం, అభినందనీయం, ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరాలని ఈ సభ ద్వారా ఆశిస్తూ, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుదని భావిస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ధన్యవాదాలు సార్.

MR. CHAIRMAN : Now the House is adjourned to meet again on 18th February 2008, Monday at 10.00 A.M

(The house adjourned, at 12.35 pm to meet again at 10.00 AM on Monday, the 18th February, 2008.)

- - - - -